# విధి వైపరీత్యం

ప్రాచీన గాథాలహరి

పి. గణపతిశాస్త్రి

౧

మహాసముద్రం ప్రళయ గంభీర ఘోషంతో భయంకరంగా గర్జించింది. సాగరతరంగాలన్నీ తాళవృక్షపంక్తిలా ఒక్కసారిగా ఉవ్వెత్తుగా పైకి పొంగి ఒళ్ళెరగని క్రోధంతో తరుముకువచ్చే ఆదిశేషువు పడగల్లా ఆవేశంగా బుసకొట్టడం మొదలుపెట్టాయి. సముద్రం ఒక్క ముంపుతో ద్వారకానగరం అంతా ముంచివేసేటట్టు భయంకరంగా పరవళ్ళు తొక్కింది.

అర్జునుడు యాదవులందరినీ రథాలమీద, ఏనుగులమీద, గుర్రాలమీద ఇంకా ఇతర వాహనాలమీద ప్రయాణం చేయించి అతి త్వరితంగా ఇంద్రప్రస్థపురం వైపు తరలించుకుపోతున్నాడు. అతడు ద్వారకానగర ద్వారం దాటగానే సముద్రతరంగాలొక్కుమ్మడిగా నగరం అంతా ముంచెత్తివేశాయి.

ఆ సముద్రతరంగాల ప్రళయ భీకర గర్జితం వినేసరికి అర్జునుని వెనువెంట సురక్షితంగా సాగిపోతున్న ద్వారకానగర పౌరులంతా గొంతెత్తి హాహాకారాలు చేశారు. అర్జునుని వెంటవెంట హస్త్యశ్వరథాది వాహనాలమీద ప్రయాణం చేస్తున్న శ్రీకృష్ణుని షోడశసహస్రాంతఃపురకాంతలందరు ఒక్కమారు వెనుదిరిగి ఆ భీభత్సదృశ్యం చూచి గుండెలు బాదుకుంటూ గొంతెత్తి విలపించారు. కొందరు స్త్రీ బాల వృద్ధులు తమ తమ వాహనాలమీదే మూర్ఛపడిపోయారు.

అర్జునుడు అతికష్టంమీద వారినందరినీ ఓదార్చి తిరిగి యథాప్రకారంగా ప్రయాణం చేయించాడు. అతని వెనువెంట సాగిపోతున్న ద్వారకానగరపౌరులలోను, అంతఃపుర కాంతలలోను బయలుదేరిన హాహాకారాలు కొంతవరకు ఉపశమించాయి. తిరిగీ వాహనాలన్నీ మెమ్మదిమెమ్మదిగా ఇంద్రప్రస్థపురం వైపు సాగిపోయాయి.

సవ్యసాచి వారందరికీ ముందుగా సాగిపోతూ అయిదారు మారులు వెనుకకు తిరిగి ద్వారకానగరం వైపు చూశాడు. సముద్రతరంగాలు గంభీరంగా గర్జిస్తూ ద్వారకానగర రాజవీథులలో ఉన్మత్తనృత్యం ప్రారంభించాయి. ఆదృశ్యం తిలకిస్తూంటే అర్జునుని నేత్రాలనుండి బాష్పజలాలు అవిరళధారగా ప్రవహించాయి

జరిగిపోయిన గత దివస వృత్తాంతాలన్నీ తిరిగీ విద్యుద్వేగంతో అతని కళ్ళయెదుటే జరుగుతున్నట్టుగా స్ఫురించాయి.

అర్జునుడు హస్తినాపుర రాజసౌధంలో విశ్రమించి ఉండగా హఠాత్తుగా అతని కళ్ళయెదుట శ్రీకృష్ణదేవునిరథం ప్రత్యక్షమైనది. తిరిగీ శ్రీకృష్ణదర్శనం కాగలదని సవ్యసాచి ఎంతైనా సంతోషించాడు. కాని ఆరథంలో అతనికి కనిపించినవాడొక్క దారుకుడే!

అతడు హస్తినాపురంలో రాజద్వారంలో రథం ఆపి పాదచారియై రాజప్రాసాదంలో ప్రవేశిస్తూనే పాండవులందరికీ ద్వారకాపుర విషాదవృత్తాంతం తెలియజేశాడు. తిరిగీ వెంటనే ఆరథంలోనే ద్వారకానగరానికి బయలుదేరవలసిందని సవ్యసాచిని ప్రార్థించాడు. కనడానికది దారుకుని ప్రార్థనమే కావచ్చునుగాని వాస్తవం అది శ్రీకృష్ణదేవుని ఆదేశమే. ఒక్కరైనా మిగలకుండా యాదవులందరు మద్యపానమత్తులై సముద్రతీరంలో భీకరయుద్ధం చేసి నిలువున్నపాటుగా స్వర్గస్థులైనారు! యాదవకులంలో ఉద్భవించిన ముసలమే ఆ విధంగా వారినందరినీ పొట్టన పెట్టుకొన్నది. ఆ భీభత్సం చూడగానే శ్రీకృష్ణుడు అరణ్యంలో తపోమగ్నుడై, సమాధినిష్ఠుడై ఉన్న అన్నగారిని సందర్శించడానికి బయలుదేరి వెళ్ళిపోయాడు.

శ్రీకృష్ణుడావిధంగా ఏకాకిగా తరలిపోవడం చూచి అంతఃపురకాంతలందరు పెద్దపెట్టున హాహాకారాలు చేశారు. వెళ్ళిపోయేసమయంలో అతడు వసుదేవుని పాదాలు తన శిరస్సుపై ఉంచుకొని నమస్కారంచేసి యాదవస్త్రీబాలవృద్ధులనందరినీ కంటికి రెప్పలా కాపాడుతూండవలసిందనీ అచిరకాలంలోనే ద్వారకానగరంఅంతా సముద్రంలో కలిసిపోగలదనీ, ఆ సమయంలో అంతఃపురమహిళల సంరక్షణకై అర్జును డానగరానికి రాగలడనీ చెప్పి వెనుదిరిగి చూడకుండా అలాగే అరణ్యానికి వెళ్ళిపోయాడు. వెళ్ళిపోయేముందు దారుకుని పిలిచి ఆ వృత్తాంతం అతనితో చెప్పి వెంటనే అర్జునుణ్ణి ద్వారకానగరానికి తోడుకొని రావలసిందని ఆజ్ఞాపించాడు.

దారుకుడా వృత్తాంతం వినిపించిన మరుక్షణంలోనే గాండీవి ద్వారకానగరానికి వెళ్ళిపోయాడు. రోదనధ్వనులతో మహాభీభత్సంగా కనిపించే ద్వారకానగరం చూడగానే అర్జునికి కాళ్ళు చేతులు ఆడలేదు. అక్షణంలోనే అతనికి శ్రీకృష్ణ బలరాముల నిర్యాణవృత్తాంతం ఒక మహాశనిపాతంలా వినబడింది. ఇంతకీ వారిద్దరి మృతకళేబరాలు ఎక్కడ ఉన్నదీ ఎవరికీ తెలియలేదు! ద్వారకానగర పరిసరారణ్యం అంతా గాలించగా గాలించగా ఎక్కడో ఒక దిక్కులేని చోట వారి శరీరాలు కనిపించాయి. శ్రీకృష్ణుడు సమాధినిష్ఠుడై శయనించిన సమయంలో వ్యాఘ్రభ్రాంతితో ఒక బోయవాడతనిపై ఒక నిశితబాణం ప్రయోగించాడు. వెంటనే శ్రీకృష్ణనిర్యాణం జరిగిపోయింది. అర్జునుడు బలరామకృష్ణుల శరీరాలకు దహనసంస్కారాలు జరిపి తిరిగీ ద్వారకానగరం చేరుకొన్నాడు. దుర్భరమైన ఆ దుఃఖభారం భరించలేక కొన్ని గడియలలోనే వసుదేవుడు కూడా స్వర్గస్థుడైనాడు. చివరికి అర్జునునికే అతనికి దహనసంస్కారం చెయ్యవలసిన దురదృష్టం పట్టింది. అశ్రునిమీలిత నేత్రాలతో అతడా కర్మకాండ అంతా ముగించి అనేకవిధాలుగా అంతఃపురస్త్రీలనందరినీ ఓదార్చి వారికి దుఃఖోపశమనం కలిగించాడు.

ఇక ఆ సమయానికే సముద్రం ఒక్క

# ★ విధివైపరీత్యం ★

జోరుగా ద్వారకానగరంపై విరుచుకుపడబోతున్నది. అందువల్ల వెంటనే ద్వారకానగర పౌరులందరినీ ఇంద్రప్రస్థానికి ప్రయాణం కావలసిందని ఆజ్ఞాపించాడు. హతశేషులైన యాదవులకు, శ్రీకృష్ణుని అంతఃపురసుందరులకు హస్త్యశ్వరథాదివాహనా లేర్పాటు చేయించి, వారందరినీ అతి జాగరూకతతో సంరక్షిస్తూ ఇంద్రప్రస్థానికి ప్రయాణమైనాడు. గత దివసస్మృతులన్నీ అతని హృదయంలో భీకర దుఃస్వప్నాల కంటకమాలికగా మెసలి వేయివిధాలుగా వేధించాయి.

## ౨

శ్రీకృష్ణుడు షోడశ సహస్రాంతఃపుర కాంతలతో మహాభోగాలనుభవిస్తూ చిట్టచివరికొక దిక్కులేనిచోట ఒకానొక క్షుద్ర వ్యాధుని బాణాఘాతంతో పరమపదించాడు. మహావీరులైనవట్టి యాదవులందరు తుంగగడ్డి పరకలతో ఒకరినొకరిని సంహరించుకొని ఒక్క క్షణంలో నశించిపోయారు! సిరిసంపదలతోను, భోగభాగ్యాలతోను, గోగోపాలక గణాలతోను కలకలలాడే ద్వారకానగరం అంతా కన్నుమూసి కన్ను తెరిచేలోగా భీషణ సాగరగర్భంలో విలీనమైపోయింది. ఎంచక్కన్నరుగని వాసుదేవుని అంతఃపురాంగనలందరు దిక్కులేని అనాథలై అల్లాడిపోయారు. "అర్జునునికీ నాకూ విభేదమేమీ లేదు! అతడే అంతఃపురకాంతలనందరినీ సురక్షితప్రదేశానికి చేర్చి అత్యంత జాగరూకతతో సంరక్షింపగలడు!" అని శ్రీకృష్ణుడతనికి దారుకునిద్వారా సందేశం పంపించాడు. అదే శ్రీకృష్ణుని చరమసందేశం! ఆ సందేశాజ్ఞ శిరసావహించి అర్జును డావిధంగా ఆ మహిళలనందరినీ అతిభద్రంగా తన వెనువెంట తోడ్కొనిపోతున్నాడు.

హృదయంగమమైన గోపాలదేవుని స్నేహమాధుర్యము, అనితరసాధారణమైన అతని మహాభోగైశ్వర్యము, జగన్మోహనమైన అతని మనోహరాకారము, లోకాతీతమైన ఆ మహామహుని స్థితప్రజ్ఞత్వము, చిట్టచివరికా మహానుభావునికే సంభవించిన అత్యంత దుర్భరమైన ఆ విపత్పరంపర తలుచుకొనేసరికి గాండీవి కదంతా అవిశ్వసనీయమైన మిథ్యామరుమరీచికగా స్ఫురించింది. గతదివసాలలో జరిగిన దుస్సంఘటనలన్నీ నిజమేనా? అని కూడా ఒక్కొక్కప్పుడతనికొకశంక కలిగింది. అయితే ప్రత్యక్షంగా తన చర్మచక్షువుల ఎదుటే జరిగిన ఆ సంఘటనలన్నీ కేవలం మిథ్య అని అనుకోవడానికతనికి ధైర్యం చాలలేదు.

ఒక రథంలో ఒంటరిగా సాగిపోయే అతని హృదయంలో ఆ విధమైన భావపరంపరలెన్నెన్నో బయలుదేరాయి. ఒక్కొక్కప్పుడు మహాధైర్యశాలి అయిన అతని కనుగొలుకులనుండి కవోష్ణ బాష్పబిందువులు జాలువారేవి. అతని వెంట వెంట అపారమైన యాదవపరివారం అంతా నెమ్మదినెమ్మదిగా సాగిపోయింది.

ఆ పరివారం అంతా పంచనద దేశ ప్రాంతం సమీపించేసరికి అప్పటికే సూర్యాస్తమానం అయింది. తరవాత వారొక భీకర దుర్గమారణ్యం అధిగమించిపోవలసి ఉన్నది.

దూరదూరంగా వారికెదురుగా రక్తారుణమై ప్రజ్వలించే శుక్రతారక భయంకర దుర్విధి క్రోధవీక్షణంలా స్ఫురించింది. ఇంకా దూరంగా వినిపించే క్రూర వన్యమృగాల గర్జితాలు, జంబుకాక్రందనాలు, ఘూకారవాలు వారి హృదయాలలో అపూర్వమైన భీభత్సం కలిగించాయి. ఆ ధ్వనుల కన్నిటికీ మంద్రమంద్రంగా వినిపించే సన్నసన్నని కీచురాతి మోత ఒక విచిత్రశ్రుతిలా వినిపించింది.

యాదవ బలానికి వెనకభాగంలో ఎవరో అయిదారుగురు యదుకుమారులు మాత్రమే వారందరికీ రక్షకులుగా ఉన్నారు. ఆ బలగానికి ముందుభాగంలో మరికొందరు తరుణ యాదవులు వారందరి సంరక్షణభారం వహించి నెమ్మదినెమ్మదిగా సాగిపోతున్నారు. అంతఃపురకాంతలు, ఇంకా ఇతర స్త్రీ బాలవృద్ధులు ఆ బలగానికి మధ్యభాగంలో హస్త్యశ్వరథారూఢులై మెల్లమెల్లగా సాగిపోతున్నారు.

వారి కెదురుగా కనిపించే మహారణ్యంలో దారులుకొట్టే ఆటవిక దస్యుగణా లెన్నెన్నో ఉన్నాయి. యాదవపరివారంలో చాలామంది స్త్రీ బాలవృద్ధులే. ఎవరో పది పన్నెండుగురు యదుకుమారులున్నా వారెవరు రణాంగణంలో ఆరితేరినవారు కారు. శస్త్రాస్త్రవిద్యలలో అర్జునికి సహాయకులుగా నిలబడడానికి తగిన శక్తిసామర్థ్యాలు కూడా వారికి లేవు. అందుచేత ఆ రాత్రివేళ దుర్గమారణ్యంలో ప్రవేశించకుండా అక్కడే స్కంధావారా లేర్పాటు చేయించి, తెల్లవారేవరకు ఆ స్కంధావారాలలో విశ్రమించడమే సముచిత కర్తవ్యమని అర్జునికి స్ఫురించింది. అతడు వెంటనే తన సంకల్పం పరివారంలోని వారందరికీ తెలియజేశాడు. అప్పటికే అలిసిపోయిన వారందరు దాని కంగీకరించారు. దానితో మందమందంగా సాగిపోతున్న యాదవబృందంలోని వారంతా తమ యాత్ర విరమించారు. వెంటనే స్కంధావారా లేర్పాటు చేసే ప్రయత్నంలో నిమగ్నులైనారు. అప్పటికి కొంచెం చీకటిపడింది. అంతలో అంతఃపురకాంతలూ ఇంకా ఇతర స్త్రీబాలవృద్ధులు అతి భీభత్సంగా ఆక్రందనధ్వనులు చేశారు. ఆ ఆక్రందనాలు వినగానే అర్జునునిహృదయం నీరైపోయింది. వాటికి కారణమేమో అతనికి తెలియలేదు.

వెంటనే తనరథం ఆ ఆక్రందన ధ్వనులు వినిపించేప్రాంతానికి మరలించాడు. అక్కడ జరుగుతున్న భీభత్సం సందర్శించగానే గాండీవిహృదయం క్రోధావేశంతో కంపించిపోయింది.


వేలాది దస్యులు ధనుర్బాణాద్యాయుధాలతో యాదవులపై విజృంభించారు. కాని వారి నెదుర్కొనగలిగినవా డాపరివారంలో అర్జునుడొక్కడే; మిగిలిన యదుకుమారులు పదిపన్నెండుగురుదాకా ఉన్నా వారివల్ల ప్రయోజనమేమీ కలగలేదు!

అయినా అర్జునుడది లక్ష్యపెట్టక ఒక్కడూనులో దస్యుగణాలపై విరుచుకుపడ్డాడు. ఆగ్నేయాద్యస్త్రాలు ప్రయోగించి కనురెప్పపాటుకాలంలో దస్యులనందరినీ తరిమివెయ్యాలని సంకల్పించాడు. కాని ఎందుచేతనో ఆ అస్త్రాల మంత్రాలేవీ అతనికి స్ఫురించలేదు. ఆ విధమైన విధివైపరీత్యానికి కారణమేమో అతనికి తెలియలేదు. వెంటనే తన అమ్ములపొదిలో ఉన్న బాణాలన్నీ ప్రయోగించి ఆ దస్యులలో కొందరిని సంహరించివేశాడు. అయినా వారు చేల ఈనినట్లుగా తోకొల్లలుగా అర్జునుని మీదికి లంఘించారు.

అంతలోనే అర్జునునికి అక్షయ తూణీరంలోని బాణాలన్నీ అఖరయిపోయాయి. అక్షయతూణీరంకూడా ఆ విధంగా వ్యర్థమైపోయేసరికి గాండీవి హృదయంలో ఇదివరకెన్నడు బయలుదేరని భయాందోళన లంకురించాయి. అయినా నిరుత్సాహపడక అర్జునుడు గాండీవంకొనతోనే వారిని చావమోదడం ప్రారంభించాడు.

అయితే ఆ విధమైన యుద్ధపద్ధతివల్ల దస్యులెవరు భయపడలేదు. ఇంకా ఉద్ధతింగా అతనిపైకి లంఘించారు.

ఇంతలో మరికొందరు దస్యులు అంతఃపురస్త్రీలపై బడి వారి ఆభరణాలన్నీ అపహరించుకుపోయారు. మరికొందరు శ్రీకృష్ణుని అంతఃపురాంగనలలో కొందరిని బలాత్కారంగా అరణ్యంలోనికి తీసుకు

నారసింహ లేహ్యము
బంగారముతో చేరినది. మేహము నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20రో. డబ్బి రు. 3-4-0 పోష్టేజి అ 15.
సి. వి. ఏ. అండ్ కో, (ఆయుర్వేద వసూతిం)
పెదదేవి, (పోష్టు) — తెల్లా[illegible]

పోయారు. మరికొందరిని నానా విధాలుగా హింసించారు.

ఈ దౌర్జన్యంలో అంతఃపుర కాంతలందరు తిరిగి హృదయవిదారకంగా ఆర్తనాదాలు చేస్తూ అతిదీనంగా ఆక్రోశించారు!

ఆ కరుణాక్రందనాలు విని అర్జును డతి ధైర్యంతో దుస్యులతో యుద్ధంచేశాడు.

కాని శస్త్రాస్త్ర విహీనమైన అతని పరాక్రమంఅంతా కేవలం బూడిదలోపోసిన పన్నీరైపోయింది! శ్రీకృష్ణుని అష్టపట్ట మహిషులు, మరికొందరు అంతఃపురాంగనలు మాత్రం ఎలాగోఅలాగ దస్యుపరాభవ భయంలేకుండా బయటపడ్డారు. మిగిలిన అంతఃపురాంగనలలో చాలామంది కిరాతకులచేతులలో పడి అనేకవిధాల యాతన లనుభవించారు.

వారికరుణాక్రందనలు వినగానే అర్జునుని నవనాడులు క్రుంగిపోయాయి. అంతటిమహా పరాక్రమశాలి అని పేరుపొందిన తన బల పరాక్రమాలు కిరాతకులబారిపడ్డ శ్రీకృష్ణ కళత్ర సంరక్షణకు కూడా ఎందుకూ కొరగాకుండాపోయాయే అని అతడెన్నో విధాల మదనపడ్డాడు. ఆ క్షణంలో అతనికిక జీవించడమే వ్యర్థమని అనిపించింది.

అత్యంతదారుణములయిన ద్వారకానగర వృత్తాంతాలు విన్నప్పుడే అతని హృదయం శతధా క్రీలి వికలమైపోయింది. తరవాత జరిగిన కిరాతకుల కిరాతకృత్యాలు, తన అశక్తత అనుభూతికి రాగానే అతని ముఖం వివర్ణమై వెలవెలబోయింది. సమరాంగణంలో విరాధివీరుడని ప్రసిద్ధి పొందిన భీభత్సుడొక్క నిట్టూర్పు విడిచిపెట్టి కేవలం జీవచ్ఛవప్రాయుడై తన రథంలో అలాగే కూలబడిపోయాడు!

అటుపిమ్మట తిరిగీ ఎలాగోఅలాగ ధైర్యం చిక్కబట్టుకొని మిగిలిన అంతఃపురస్త్రీలను, ఇదితరులను, క్షేమంగా ఇంద్రప్రస్థానికి తీసుకుపోయాడు. అనంతరం కొంతమంది యాదవవంశీయులను, శ్రీకృష్ణపౌత్రులను ఇంద్రప్రస్థానికి సమీపంలో ఆయారాజ్యాలలో అభిషేకింపజేశాడు. పాండవులందరు హృదయవిదారకమైన ద్వారకానగరవృత్తాంతాలు విని ఆ విధమైన దుర్విధికై పరితాపాని కంతైనా కుమిలిపోయారు.

## 3

అనంతరం కొంతికాలానికి అర్జునుడు వ్యాసమహర్షిని సందర్శించవలెననే అభిలాషతో ఆయన ఆశ్రమానికి బయలుదేరాడు.

అతడు మహర్షి ఆశ్రమసమీపానికి చేరుకునేసరికి అప్పుడే సూర్యోదయం అయింది. మహర్షి ఆశ్రమంలో బ్రహ్మచారుల వేద సూక్తపారాయణాలు ప్రాతఃకాల కలవిహంగమూకాలాలతో కలిసి మంత్రమంత్రంగా వినిపించాయి. ఆశ్రమ హోమాగ్నిజ్వాలల పైడివెలుగులు పరిసర పూజాతులలపై ప్రసరిస్తూ నెమ్మదినెమ్మదిగా మెరుగులు దిద్దాయి. ఆ సమీపంలో మరి ఒక ఆహవనీయాగ్నిలా సమాసీనుడైన సాత్యవతేయ మహర్షి పాండవమధ్యముడాశ్రమంలో ప్రవేశించగానే మనోజ్ఞమైన మందహాసంతో ఎంతో ఆప్యాయంగా పలకరించాడు. ఆ సమయంలో అర్జునుడికి మహర్షిముఖం అప్పుడప్పుడే వికసించిన సహస్రదళ పద్మంలా స్ఫురించింది. కాని అర్జునుని ముఖంమాత్రం అలాగే చింతాక్రాంతమై, వివర్ణమై వెలవెలబోయింది. అతడు నెమ్మదిగా వెళ్ళి వ్యాసమహర్షి సన్నిధిని కూర్చున్నాడు.

మహర్షి కొంతసేపు నిశ్చలదృష్టితో అతని ముఖభంగిమ గమనించి, ఆవిన్నమైన అపూర్వ దైన్యానికి హేతువేమని ప్రశ్నించాడు.

మొట్టమొదటగా అర్జునుడు మహర్షికి ద్వారకానగర భీభత్సవృత్తాంతము, శ్రీకృష్ణ బలరాముల నిర్యాణము, వ్యాధుని బాణాఘాతంతో కలిగిన దారుణ పరిణామము మొదలైనవన్నీ యథాక్రమంగా విన్నవించాడు. అనంతరం తిరిగీ మహర్షిముఖంవైపు పరికించి చూచాడు.

మహర్షి మందస్మిత జ్యోతి ప్రాతఃకాల సూర్యకిరణాలతో చేతులు కలుపుతూ అలాగే ఒక ఆరని జ్యోతిలా వెలిగింది.

అనంతరం సవ్యసాచి ఒక నిట్టూర్పు విడిచిపెట్టి తిరిగీ తన విషాదగాథ ప్రారంభించాడు.

గోపాలదేవుని అంతఃపుర వరారోహాలు క్రూర కిరాతకుల చేతులలో అనుభవించిన దుస్సహయమయాతనలన్నీ పూసగుచ్చినట్లు వివరించి చెప్పాడు. ఆ సమయంలో తనకు సంభవించిన ఆ శస్త్రాస్త్రవైఫల్యము, అక్షయతూణీర క్షయత్వముకూడా తెలియజేశాడు.

ఆ విషయం విన్నవించినంతసేపు అతడు వంచిన శిరస్సు పైకెత్తలేదు. ఆ ధీరవరేణ్యుని కపోలాలపై జడిజడిగ కన్నీరొక్కటే నిరంతరధారగా ప్రవహించింది.

ఆ క్షణంలో వ్యాసభట్టారకుని కరుణ హృదయయాతన అంతా హృత్కిపిలిగా అవగతమైపోయింది.

అలాగే నిశ్చల మందహాసంతో కనురెప్పపాటు లేకుండా ఒక నిముషందాకా అర్జునునివైపు చూచాడు.

గాండీవి కనుగొలుకులనుండి కన్నీరింకా సంతతధారగా ప్రవహిస్తూనే ఉన్నది.

"అర్జునా! వాసుదేవుడు, ఆయన అంతఃపురసుందరీగణము, దారుణ మునిశాపాల మూలంగానే అవిన్నమైన యమయాతనల పాలైనారు! దీనిలో మరి విచారింపవలసినది ఏమి ఉన్నది!" అన్నాడు వ్యాసభట్టారకుడు.

అయినా అర్జునుని కించుకంతైనా మనశ్శాంతి లభించలేదు.


వేదవ్యాసుని పెదవులనుండి అప్రయత్నంగా ఒక దీర్ఘనిశ్వాసం వెలువడింది. అయినా మహర్షి పెదవులపై చిరునవ్వులాగే అరుణోదయకాంతి రేఖలా మెరిసింది!


## దాంపత్య రహస్యములు

ఇది పటములతో 274 పుటలు గలది. వెల రు. 2/- కామకళా లేక కొక్కోకము. పటములతో వెల రు. 1/- రెండుకొన్నచో పోష్టు ఖర్చు రు. 1/- వ్రాయండి. D.S. మిత్ర & కో, (A) 26. బీటు, సాకారుపేట, మద్రాసు-1.

స్థాపితము: 1920 సంవత్సరం
సమస్త చర్మవ్యాధులకు
తెలుపు మచ్చలు
లకు చికిత్సా
రెడ్డి & కో,
గోపాలపురం
(రయా)

# లల్లూరాం అండ్ కంపెనీ,




(స్థాపితము 1928.)

ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన

* ఇనుప పెట్టెలు * ఉక్కుబీరువాలు
* క్యాష్ బాక్సులు

## లల్లూరాం అండ్ కో,

వెలగలేటివారి వీధి, :: విజయవాడ - 1.
క్రొత్త షోరూమ్ - మారుతి సినిమా కెదురుగా.



తిరుపతి కొండపైకి బస్సురోడ్డు.

ఫోటో : వి. కృష్ణరావు, మద్రాసు.

# ★ విధివైపరీత్యం ★

"నాయనా! అణువు మేరుపర్వతమై ఔన్నత్యం పొందడానికి, మేరుపర్వతం ఒక అల్పాల్పమైన అణువై నశించిపోవడానికి ఆమహాకాలపురుషుడే ప్రధానకారణం! లోకాతీతులైన మహామహితాత్ములు హీనాతిహీనమైన దుర్గతి పొందడానికీ హీనాతిహీనులు మహామహితాత్ములై జాజ్వల్యమానంగా వెలిగిపోవడానికీ మరి వేరే కారణం ఏమి ఉన్నది? అలౌకికములైన అష్టైశ్వర్యాలు, అత్యంత దుర్భరమైన యాతనాదికాలు కాలపురుషుని లీలవల్లనే సంప్రాప్తిస్తున్నవి.

ఇది తెలియని అజ్ఞులు అహంకారపూరితులై విర్రవీగుతున్నారు. కాలపురుషుని ఇచ్ఛామాత్రంచేత సంభవించే సుఖదుఃఖాలను భరించేవారు అహంకారరహితులైన మనీషులైన ఆజ్ఞాతేసుమా!"

ఈ ఉపదేశవాక్యాలతో అర్జునునికి కొంత ఉపశాంతి కలిగింది. అతని ముఖం కొంచెం వికసించింది. అతనికి వేదవ్యాసు డిలాగ ఉపదేశించాడు.

"శ్రీకృష్ణభగవానుడు కేవలం అతని వల్లనే అత్యంతబంధువుల దుర్గతికి ప్రతీకారం చెయ్యకుండా ఉపేక్షించి పోయినాడని భ్రమిస్తున్నావేమో! నాయనా! యాదవకులనాశనకాలంలోనే ఆయనకీ విధివైపరీత్యం దాపురించి అవతారసమాప్తి అయిపోయింది. అవతారప్రయోజనం సమాప్తమైపోయిన వెనక గ్రహించినమరుక్షణంలోనే ఆయనలో ఆ జ్యోతిస్వరూపం అవతరించింది. అనంతుడా పరమేశ్వరుని ఇచ్ఛామాత్రమే! స్వయంగా ఆ మహామహితాత్ముని ముఖతః గీతామృతం ఆస్వాదించిన నీకు నేనేమి చెప్పగలను నాయనా!"

ఆ వాక్యంతో హఠాత్తుగా అర్జునుని హృదయాంతరాళంలో ఒక దివ్యజ్యోతి మెరిసినట్లయింది. ఆ జ్యోతికాంతి అతని మనస్సుపై ఒక ప్రశాంతమైనరీతిగా ప్రకాశించింది.

ఆశ్రమ హోమధూమమాలిక దిగాల వటతరుశాఖలలో అల్లిబిల్లిగా అలముకొని క్రమక్రమంగా అనంత నీలాకాశంలో విలీనమైపోయింది. ★